క్లుప్తంగా

ఘనంగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట



గంగమ్మ తల్లికి మొక్కుతున్న మంత్రి అంబటి

రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెంలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు , సీనియర్ లాయర్ పక్కాల సూరిబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పార్టీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు సునీత శ్రీనివాసరెడ్డి, సర్పంచి పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ కొండ్రెడ్డి పరమేష్ పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి దర్శన వేళల్లో మార్పు

నకరికల్లు: స్థానిక కొండపై ఉన్న శ్రీచెంచులక్ష్మి, ఆదిలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి దర్శనానికి ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ ఈఓ వై.వెంకయ్య సోమవారం తెలిపారు. పర్వదిన, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే దర్శనవేళల్లో మినహాయింపు ఉంటుందన్నారు. దర్శన వేళల్లో మార్పులను గమనించి సహకరించాలని భక్తులను కోరారు.

పాలిసెట్ విద్యార్థులకు ఓరియెంటేషన్ తరగతులు

క్రోసూరు: క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు ఓరియెంటేషన్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బీవీ రమాదేవి తెలిపారు. పాలిసెట్ ప్రవేశపరీక్ష రాసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వివరాలకు 9110788003కు సంప్రదించాలని కోరారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి

సత్తెనపల్లి: గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల సమీపంలోని దొడ్ల డెయిరీ ఎదురు ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ తెలిపిన వివరాలు.. గ్రామ సమీపంలోని డెయిరీ ఎదురు ఎవరో ఒక గుర్తు తెలియని 30 నుంచి 35 సంవత్సరాలు వయసు ఉన్న యువకుడు ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వలన వ్యక్తి ఆ వాహనంలో చిక్కుకొని సత్తెనపల్లి వైపు కళ్లం స్పిన్నింగ్ ఎదురు ఉన్న టేకు తోట వరకు లాక్కొని వచ్చి అక్కడ పక్కన విడిచిపెట్టి వెళ్లినట్లు ఘటనా స్థలంలో ఆనవాళ్ల ద్వారా తెలుస్తోందన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మహాప్రస్థానం కమిటీ కార్యదర్శి బాలాజీ మృతి



సత్తెనపల్లి: హిందూ మహాప్రస్థానం కమిటీ కార్యదర్శి, సంఘ సేవకుడు, ప్రముఖ వస్త్ర వ్యాపారి మట్టా బాలాజీ(67) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. పట్టణంలోని వావిలాల స్మృతివనంలో మిత్రులతో కలసి యోగా చేసేందుకు వెళ్లిన ఆయన యోగా చేసే క్రమంలో ఛాతీనొప్పి రావడంతో కూలబడ్డాడు. వెంటనే పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అప్పటికే బాలాజీ తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని పరివర్తన చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాల, శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం వంటి మరెన్నో సంస్థల అభివృద్ధికి ఆయన ఎంతో పాటు పడ్డారు. ప్రస్తుతం ఆయన హిందూ మహాప్రస్థానం కమిటీకి కార్యదర్శిగా వ్యవహరిస్తు దీని అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నారు. స్థానిక కళారాధన సంస్థకు క్రియాశీలక సభ్యులుగా కొనసాగుతూ తన కళ్యాణ మండపాన్ని కళారాధన సంస్థ నెలవారీ సాంస్కృతిక కార్యక్రమాలకు ఉచితంగా ఇవ్వడం ఆయన దాతృత్వానికి ప్రతీక. భౌతిక కాయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ మట్టా సుబ్రహ్మణ్యం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలాజీ మృతికి కళారాధన వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత పోస్టు మాస్టర్ జె.ఎల్.ఎన్.శర్మ, మిత్ర బృందం సిద్ధార్థ శ్రీనివాస్, కంతమనేని వెంకటేశ్వరరావు, గంగారపు వెంకట్రావు, రాంబాబు, కేకేమూర్తి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. బాలాజీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం వైఎస్ జగన్‌కు పోటెత్తిన ప్రజాభిమానం



క్రోసూరు వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పూలతో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

పెదకూరపాడు: క్రోసూరులో నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ విజయవంతం అయింది. జగనన్న విద్యా కానుకల పంపిణీ కార్యక్రమానికి సోమవారం సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రిని చూసేందుకు ప్రజలు, అభిమానులు బారులు తీరారు. ఆయన వస్తున్న బస్సుపై పూల వర్షం కురిపించి, అభిమానం చాటుకున్నారు. మేడలు, ఇల్లుపైకి ఎక్కి తమ అభిమాన నాయకుడుని చూశారు. విద్యార్థులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. సభ ప్రాంగణం బయట వేలాది మంది ఎండలను లెక్కచేయకుండ సీఎం ప్రసంగం విన్నారు. పెదకూరపాడు మండలం తమ్మవరం గ్రామానికి చెందిన షేక్ సాల్మన్ అనే ఆరో తరగతి విద్యార్థి సీఎం జగన్‌మామయ్య చేతుల మీదగా విద్యాకానుక కిట్ అందుకున్నాడు.

ఘనస్వాగతం..

మండుటెండలను సైతం లెక్క చేయకుండా .. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజానీకం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు పోటెత్తారు. సొంత వాహనాలలో యువత తరలివచ్చారు. క్రోసూరులో ఏ రోడ్డు చూసిన ప్రజానీకంతో నిండిపోయింది. క్రోసూరు– దొడ్లేరు రోడ్డులో ఎటుచూసినా జనసంద్రంగా మారింది. పసి బిడ్డలను చంకన వేసుకుని మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు కదిలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం క్రోసూరులోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో ప్రారంభించారు. సభకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధ్యక్షత వహించారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్....

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన బహిరంగ సభకు వేలాదిగా ప్రజానీకం తరలిరావడంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ కనిపించింది. జయహో జగన్, జై జగన్ మళ్లీ మీరే సీఎం, మా నమ్మకం నువ్వే జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగం ఆసాంతం యువకులు కేరింతలు కొట్టారు.



సీఎం వైఎస్ జగన్ సభకు తరలివస్తున్న జనసందోహంలో ఓ భాగం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు బారులు తీరిన ప్రజలు

ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో వైద్య సేవలు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా సత్తెనపల్లి మండలం అబ్బూరులో ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి యు.శ్రీలక్ష్మీ కవిత సోమవారం పరీక్షలు నిర్వహించారు. మొత్తం 145 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో జనరల్ ఓపీ 49 మంది, హైపర్ టెన్షన్ 34 మంది, డయాబెటిస్ 20 మంది, గర్భిణులు 17 మంది, బాలింతలు నలుగురు ఉన్నారు. అనంతరం దీర్ఘకారక వ్యాధులతో బాధపడుతూ నడవలేని వారి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య బోధనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు ఎం.వెంకటేశ్వర్లు, కేఎం మార్గరెట్, ఎంఎల్‌హెచ్‌పీ, సిహెచ్ఓ ఆర్ బర్మానాయక్, ఏఎన్ఎంలు ఎస్.కిరణ్మయి, ఎం.నాగేంద్రం, హెల్త్ అసిస్టెంట్ జి.నరసింహారావు, డీఈఓ సుధాకర్, ఆశ కార్యకర్త శ్యామల ఉన్నారు.



అబ్బూరులో ఇంటి వద్ద వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీలక్ష్మీ కవిత

తొండపిలో.. ...

తొండపి(ముప్పాళ్ల): గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం కింద సోమవారం సేవలందించారు. పీహెచ్‌సీ వైద్యుడు జయకృష్ణ 81మందికి పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డీఈఓ రవితేజ, సీహెచ్ఓ సుగుణ, ఎంపీహెచ్ఎస్ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థపై అవగాహన

అమరావతి: బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టాలను పటిష్ట అమలుతో అభివృద్ధి సాధ్యమని ఎస్ఐ నాగేంద్రరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మిక వ్యతిరేక వాల్ పోస్టర్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిస్టర్ విన్నరసి, గుడ్‌షెఫర్డ్ కోఆర్డినేటర్ టి.లక్ష్మణ్ పాల్గొన్నారు.



బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామస్వామి కుటుంబానికి రూ.10 లక్షల సాయం



రామస్వామి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రి అంబటి, ఎంపీ లావు

రాజుపాలెం: రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామస్వామి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి అంబటి రాంబాబు హామీ ఇచ్చారు. మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన రామస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.10లక్షల చెక్కును సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరి వెంట ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు, సీనియర్ లాయర్ పక్కాల సూరిబాబు, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ డి.సునీత శ్రీనివాసరెడ్డి, పి.అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పి.ఆదినారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ కె.పరమేష్, తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుకల అందజేత



రాజుపాలెం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న కిట్‌లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

రాజుపాలెం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సోమవారం పునః ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్‌లను పంపిణీ చేశారు. రాజుపాలెం, గణపవరం జిల్లా పరిషత్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి జగనన్న కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శైలజ, మణి, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ కొండ్రెడ్డి పరమేష్, తోట లక్ష్మీనారాయణ, పాఠశాలల కమిటీ చైర్మన్‌లు చొక్కా రాంబాబు, శ్రీనివాసరెడ్డి, తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నకరికల్లులో..

నకరికల్లు: మండలంలోని చేజర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సర్పంచి వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాహిం, ఉపాధ్యాయులు గేరా మోహనరావు, లలిత, వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముప్పాళ్లలో..

ముప్పాళ్ల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ సోమవారం నిర్వహించారు. మండలంలో మొత్తం 3,650 మంది విద్యార్థులకు కానుక అందించటం జరిగిందని, ఆ మేరకు పాఠశాలలకు పంపించటం జరిగిందని ఎంఈఓ ఒంగోలు రాజు తెలిపారు. మాదల జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ అంజిబాబు, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చిమటా శ్రీనివాసరావు, ఉపసర్పంచి సైదా, వైఎస్సార్‌సీపీ నాయకుడు కానాల పుల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.

బాలకార్మికులను పనిలో ఉంచితే చట్టరీత్యా నేరం

గురజాల: బాల కార్మికులు పనుల్లో ఉంచితే చట్టరీత్యా నేరమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జానీబాషా అన్నారు. స్థానిక కోర్టులో సోమవారం పదమూడవ అదనపు జిల్లా జడ్జి ఇన్‌చార్జి చైర్మన్ ఓ వెంకటనాగేశ్వరరావు నరసరావుపేట వారి ఆదేశాల మేరకు జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

వేసవి దుక్కులతో పొలానికి మేలు

వేసవి... పొలాల్లో పంటలు లేని సమయం. రైతులకు పొలం పనులు లేవనుకుంటారు. కానీ అతి ముఖ్యమైన పొలం పనులు చేపట్టాల్సింది వేసవిలోనే. ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది. వేసవిలో చేసుకునే పొలం పనులను బట్టే దిగుబడులు ఆధారపడి ఉంటాయి..

- ఖరీఫ్‌సాగుకు రైతులు సమాయత్తం
- వేసవిలో చేసే దుక్కులతో తెగుళ్ల నివారణ
- అధిక దిగుబడులకు అవకాశం



దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేసిన నల్ల నేలలు

సత్తెనపల్లి: భూమి సారంగా ఉంటేనే దిగుబడులు బాగుంటాయి. వరుస పెట్టి పంటలు పండిస్తూ భూసారాన్ని విస్మరిస్తే కాలక్రమంలో ఆయా భూములు నిస్సారమయ్యే ప్రమాదం ఉంది. అందుకనే ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలు పండించిన రైతులు వేసవిలో ఆయా పొలాలలో దుక్కులు చేపట్టి భూసారాన్ని కాపాడుకుంటారు. ఆధునిక సమాజంలో భూములను పిండి దిగుబడులు తీసుకోవడానికే చాలా మంది చూస్తున్నారు గానీ భూసారాన్ని వృద్ధి చేయడానికి ప్రయత్నించడం లేదు. వేసవిలో పొలాలలో దుక్కులు చేపట్టడం వలన బహుళ ప్రయోజనాలున్న సంగతిని విస్మరిస్తున్నారు. కానీ వ్యవసాయంపై మక్కువ, ఆసక్తి ఉన్న రైతులు తమ పూర్వీకుల పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.

అనువుగా పొలాలు ...

ఇటీవల తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా పొలాలు కాస్త తడిచి, వేసవి దుక్కులు చేపట్టేందుకు అనువుగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్ వరి పంటను సాగు చేసే పొలాలలో వేసవి దుక్కులు చేయడం ఎంతో లాభదాయకమని సంప్రదాయక వ్యవసాయదారులు చెబుతున్నారు. కాలక్రమంలో అన్నదాతలు ఆధునికత పేరుతో బిజీ అయిపోయి వేసవి దుక్కులు చాలావరకు చేయడం మానేశారు. అదే ట్రాక్టర్, ప్లావ్ నాగళ్లతో దుక్కి దున్నితే నేల సుమారు రెండు అడుగులు మేర తిరగబడి లోపలి భాగం పైకి వస్తుంది. ఆ విధంగా లోపల పంటకు హాని చేసే పురుగులు బయటపడి నశిస్తాయి. ముఖ్యంగా పంటలో కాండం తొలుచు పురుగులు, ఆకు ముడత పురుగులు, కాండం కుళ్లు తెగుళ్లకు కారకాలైన పురుగులు గుడ్లు పొదిగి నేలలో ఉండటం వల్ల వచ్చే పంటలో మళ్లీ ఆ తెగులు వ్యాప్తి చెంది నాశనం చేస్తాయి. వేసవి దుక్కులు దున్నడం వల్ల ఆ తెగులు జాతికి చెందిన బీజాలు బయట పడి వేడికి చనిపోవడం లేదా పక్షులు తినడంతో తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుంది. లోపల పోషకాలు పైకి రావడంతో పంటలకు దోహదపడతాయి. అలాగే మొండి జాతికి చెందిన గడ్డి మొక్కలు, కలుపు మొక్కల మూలాలు ఎండకు ఎండిపోయి వాటి సమస్య తగ్గడంతో పాటు దుమ్ములో కుళ్లి నేల సారవంతమవుతుంది.

ఎన్నో ప్రయోజనాలు ...

- వేసవిలో పొలాలను దుక్కు చేయడం వల్ల గడ్డి నశించిపోవడంతో పాటు పరిమోళ్లు కుళ్లి భూమిలో కలిసిపోయి ఎరువుగా మారతాయి.
- భూమిలో ఉండే వివిధ రకాల పురుగులు పైకి రావడం వల్ల వాటిని పక్షులు ఆహారంగా తీసుకుని, తదుపరి వేసే పంటలకు నష్టం వాటిల్లకుండా నివారిస్తాయి.
- పక్షులు ఆహారంగా తీసుకోగా మిగిలిన పురుగులు వేసవి ఎండల తీవ్రతకు చనిపోతాయి. తద్వారా ఆయా పొలంలో పురుగుల ఉధృతి తగ్గుతుంది.
- తెగుళ్లకు కారణమయ్యే శిలీంధ్రాలు కూడా ఎండలకు చనిపోడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తరువాత సాగు చేసే పంటలకు తెగుళ్ల బెడద లేకుండా నివారించవచ్చు.
- రైతు ఇదే సమయంలో దుక్కు చేసిన పొలాలలో పచ్చిరొట్ట విత్తనాలను చల్లితే భూమి సారాన్ని కూడా పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుంది.

లోతు దుక్కులు సాగుకు మేలు



పొలాల్లో విరామం లేకుండా పంటలు పండిస్తూ పోతుంటే వాటిలో సారం కరిగిపోయి నిస్సారంగా తయారవుతాయి. ఈ సమస్యను నివారించేందుకు వేసవి దుక్కులు చేపట్టడం ఎంతో అవసరం. రబీ పంట తరువాత అపరాలు సాగు చేసే భూములలో కాకుండా ఖాళీగా ఉంచిన పొలాలలో లోతు దుక్కులు దున్ని భూమిని చదును పరచాలి. వేసవి దుక్కులు చేయడం చెడు పురుగులు, శిలీంధ్రాలు చనిపోతాయి. గడ్డి, గరప కుళ్లి నేల సారవంతంగా తయారవుతుంది. ఈ విధంగా చేసిన పొలాల్లో తెగుళ్ల బెడద ఉండదు. తద్వారా దిగుబడులు బాగుంటాయి.

–ఎస్.శ్రీధర్‌రెడ్డి,
ఇన్‌చార్జ్ ఏడీఏ, సత్తెనపల్లి

బడి గంట మోగింది



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో తరగతులకు హాజరైన విద్యార్థులు

అమరావతి: బడి గంట మోగింది. వేసవి సెలవులు ముగిశాయి. పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులు సోమవారం బడిబాట పట్టారు. ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుకలు అందజేయడంతో సందడి నెలకొంది. నాడు– నేడు కింద పాఠశాలను అభివృద్ధి చేయడంతో సకల వసతులతో విద్యార్థులకు స్వాగతం పలికాయి.